క్లుప్తంగా

అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న తలారి

తాళ్లపూడి: గ్రామ దేవతల ఆలయ నిర్మాణాలకు సమష్టి కృషి అవసరమని గోపాలపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. పెద్దేవం గ్రామ పంచాయతీ పరిధిలోని రావూరుపాడులో గ్రామ దేవత ముత్యాలమ్మతల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తలారి వెంకటరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొలిశెట్టి నాగేశ్వరరావు, కాపు జేఏసీ నాయకులు తోట రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు పోశిన శ్రీకృష్ణ దేవరాయలు, దొరాజీ, కవల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

14న ఆలయ ముఖద్వారం ప్రారంభం



ఆలయ ముఖ ద్వారం

తాళ్లపూడి: వేగేశ్వరపురం గ్రామ దేవత ధనమ్మ తల్లిలాలయం వద్ద నూతనంగా నిర్మించిన ఆలయ ముఖ ద్వారాన్ని ఈ నెల 14వ తేదీన ప్రారంభించనున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయ ముఖద్వారాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా 13, 14వ తేదీల్లో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తామని తెలిపారు. అన్నసమారాధన నిర్వహిస్తున్నామన్నారు.

కోటసత్తెమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ పర్యవేక్షణలో కోటసత్తెమ్మ అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. దర్శనాలు, ప్రసాదం, పూజా టిక్కెట్లు, ఫొటోలు అమ్మకంతో రూ.1,74,441 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం(శివ) తెలిపారు.

ఉపసర్పంచ్ బాధ్యతల స్వీకరణ



రాజేంద్రప్రసాద్‌ను అభినందిస్తున్న సిబ్బంది

గోపాలపురం: గోపాలపురం మండలం వెంకటాయపాలెం ఉపసర్పంచ్‌గా వడ్లమూడి రాజేంద్ర ప్రసాద్ ఆదివారం బాధ్యతులు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఉపసర్పంచ్‌గా కొనసాగిన కాండ్రేకుల మోహన్‌చౌదరి రాజీనామా చేయడంతో నూతన ఉపసర్పంచ్‌గా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఒప్పందం ప్రకారం ఉపసర్పంచ్ ఎన్నిక జరిగినట్లు సర్పంచ్ మేకా సతీష్‌బాబు తెలిపారు.

సేవలు విస్తృతం చేయాలి



గాంధీనగర్ వాకర్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

నిడదవోలు: వాకర్స్ సభ్యులు సంఘటితంగా క్లబ్ సేవలు విస్తృతం చేయాలని వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ఆవరణలో ఆదివారం 2024 గాంధీనగర్ వాకర్స్ క్లబ్, మహిళ వాకర్స్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీనగర్ వాకర్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడు ఖండవల్లి మాణిక్యాలరావు, కార్యదర్శి బి. యుగంధర్‌కుమార్, కోశాధికారి ఎస్‌వీఎల్ నారాయణ, మహిళ క్లబ్ అధ్యక్షురాలు ఓ సూర్యకాంతం, కార్యదర్శి కండవల్లి లక్ష్మీ, కోశాధికారి ఓ లక్ష్మీమంగతయారులు ప్రమాణం చేశారు. మురళీమోహన్, రావు, ఎం.ప్రదీప్‌కుమార్, కొత్తపల్లి రవికుమార్, ఎస్.కృష్ణమూర్తి, కె.శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లజర్ల: అనంతపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చోడవరం గ్రామంలో విద్యుత్ లైన్లు ఏర్పాటు నిమిత్తం సోమవారం నుంచి మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఆపరేషన్ విభాగం నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు తెలిపారు. ఈ గ్రామంలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా వేకువజాము 3 గంటల నుంచి 9 గంటల వరకూ, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకూ ఇవ్వనున్నట్టు తెలిపారు.

ఆశలు చిగురించె నిమ్మ..

- ఆశాజనకంగా నిమ్మ తోటలు
- పూత, పిందెలతో పంట
- పెరుగుతున్న మార్కెట్ ధర
- వేసవి పంటపైనే రైతుల ఆశలు




దేవరపల్లి మండలం యాదవోలులో సాగులో ఉన్న నిమ్మతోట

దేవరపల్లి: నిమ్మ పంటపై రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. పూత, పిందెలతో తోటలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. మూడేళ్లుగా మార్కెట్ ధర అనుకూలంగా ఉన్నా దిగుబడి లేకపోవడంతో కొద్దిపాటి లాభాలతో రైతులు గట్టెక్కారు. ఏడాది పొడవునా పంట దిగుబడి అందడంతో కాస్త ఊరట కలిగింది. అయితే వేసవిలో వచ్చిన పంటకే గిరాకీ ఉంటుంది. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకూ నిమ్మకాయలకు డిమాండ్ ఉంటుంది. గూడూరు, ఏలూరు మార్కెట్ తర్వాత యదవోలు మార్కెట్ మూడో స్థానంలో ఉంది. ఇక్కడ మార్కెట్‌కు సీజన్‌లో రోజుకు 1000 నుంచి 12 వందల బస్తాల(బస్తాకు 50 కిలోలు) కాయలు వస్తాయి. రాష్ట్రంలో యాదవోలు నిమ్మమార్కెట్‌కు కూడా మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం రోజుకు 3 నుంచి 4 టన్నుల నిమ్మకాయలు మార్కెట్‌కు వస్తున్నట్టు వ్యాపారులు తెలిపారు. ఇక్కడ కొనుగోలు చేసిన కాయలకు ఏ రోజు డబ్బులు ఆ రోజే రైతు చేతికి అందజేస్తారు.

ఇది రైతు మార్కెట్

యాదవోలులో రైతు మార్కెట్ నడుస్తోందని రైతులు అంటున్నారు. సాధారణంగా మార్కెట్లో విక్రయించిన పంటకు కమీషన్‌దారులు కమీషన్ వసూలు చేస్తారు. అమ్మకాలపై రూ.100 కు రూ.10 కమీషన్ వసూలు చేస్తారు. అయితే యాదవోలు మార్కెట్లో రైతుల నుంచి ఎటువంటి కమీషన్ లేకుండా కొనుగోలు చేసి పూర్తిగా సొమ్ము చెల్లిస్తారు. ఇక్కడ రైతులు సంఘంగా ఏర్పడి రైతులు తీసుకువచ్చిన పంటను కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. దీనితో ఎక్కువ మంది రైతులు యాదవోలు మార్కెట్‌కు వచ్చి పంటను అమ్ముకుంటారు. తూర్పుగోదావరి. ఏలూరు జిల్లాల్లోని దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, నల్లజర్ల, కామవరపుకోట మండలాల నుంచి రైతులు యాదవోలు మార్కెట్‌కు నిమ్మకాయలు తీసుకువచ్చి అమ్మకాలు జరుపుతారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిమ్మ మార్కెట్ ఉంటుంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 5 వేల ఎకరాల్లో నిమ్మపంట సాగులో ఉండగా, దేవరపల్లి మండలంలోని యాదవోలు, చిన్నాయగూడెం, కొత్తగూడెం గ్రామాల్లో సుమారు 1200 ఎకరాల్లో నిమ్మతోటలు ఉన్నాయి. ఏడాది మూడు కాపులు వస్తాయి. వర్షాకాలం, సీతాకాలంలో వచ్చే పంటకు ధర అంతంత మాత్రంగానే ఉంటుంది. వేసవిపంటకు మంచి ధర లభిస్తోందని రైతులు తెలిపారు.



యాదవోలు మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన నిమ్మకాయలు

కిలో నిమ్మ కాయల ధర రూ.50

ప్రస్తుతం మార్కెట్లో కిలో నిమ్మకాయలు రూ.48 నుంచి రూ.50 పలుకుతున్నాయి. జనవరి చివరి వరకు ధర రూ.35 నుంచి రూ.40 ఉండగా, ఫిబ్రవరిలో రోజురోజుకు పెరుగుతుందని రైతులు తెలిపారు. మార్చి, ఏప్రిల్‌లో మరింత పెరుగుతుందని, కిలో రూ.80 నుంచి రూ.100 ఉంటే గిట్టుబాటు అవుతుందని రైతులు అంటున్నారు. నిమ్మ సాగు చేస్తున్న రైతుల్లో ఎక్కువ మంది కౌలుదారులు ఉన్నారు. సీజన్ బాగుంటే ఎకరం కౌలు రూ.1.50 లక్షలు ఉంటుందని రైతులు తెలిపారు.

ఆశాజనకంగా తోటలు



నిమ్మతోటలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో పూతలు నిలబడ్డాయి. పూతులు, పిందె బాగుండడంతో కాయల దిగుబడి బాగున్నాయి. కాపులు నిలబడితే ఎకరాకు 70 నుంచి 80 బస్తాల దిగుబడి వస్తాయని ఆశిస్తున్నాం. ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ. 50 ధర పలుకుతుంది. వచ్చే మూడు నెలల్లో ధర పెరుగుతుంది. కిలో రూ. 100 ధర ఉంటే గిట్టుబాటు అవుతుంది. పెట్టుబడులు, కౌలు రేట్లు పెరిగాయి.
– అనిశెట్టి సూర్యచంద్రరావు, రైతు, యాదవోలు

అందుబాటులో ధర



మార్కెట్లో కాయల ధర బాగుంది. కిలో రూ. 48 నుంచి 50 పలుకుతున్నాయి. ఫిబ్రవరి మార్కెట్ కంటే ప్రస్తుతం కిలోకు రూ.15 పెరిగింది. నేను 3 ఎకరాల్లో నిమ్మపంట సాగు చేస్తున్నాను. ఎకరాకు 60 బస్తాలు దిగుబడి వస్తాయని ఆశిస్తున్నా. 14 ఏళ్ల వయస్సు గల తోట ఉంది. గత రెండేళ్లుగా మార్కెట్ బాగుంది. ఇప్పుడు వచ్చిన పూత జూన్ కు కాయ తయారవుతుంది. వర్షాకాలంలో ధర తగ్గిపోతుంది. మూడేళ్లుగా రైతు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాడు. – **నీలపాల వెంకటేశ్వరరావు,** రైతు, చిన్నాయగూడెం

వాసవీ మాత ఆత్మార్పణ హోమం



హోమం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సభ్యులు

కొవ్వూరు: పట్టణంలో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అమ్మవారికి ముందుగా సామూహిక కుంకుమ పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్దుల సోమరాజు దంపతులతో పాటు కక్కిరాల సోమయ్య, కక్కిరాల వీరభద్రరావు, కక్కిరాల సూరిబాబు, కాకి అనిల్ సూర్య, ఆకుల వెంకటేశ్వరగుప్తా, దేవతు కృష్ణ ప్రసాద్ దంపతుల చేతుల మీదుగా వాసవీ మాత ఆత్మార్పణ హోమం నిర్వహించారు. సంఘం కార్యదర్శి నాళం శ్రీనివాసరావు, కోశాధికారి తుమ్మలపల్లి నాగ రమేష్, ముఖ్య సలహాదారుడు మద్దుల సత్యనారాయణ, మట్టే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

150 మందికి గుండె వైద్య పరీక్షలు



తాడిపర్రులో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉండ్రాజవరం: డాక్టర్ వైవీ రావు ఉషా కార్డియాక్ సెంటర్ సౌజన్యంతో సర్పంచ్ కె.నరేంద్ర ఆధ్వర్యంలో తాడిపర్రు గ్రామంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సుమారు 150 రోగులకు గుండె సంబంధించిన వైద్య పరీక్షలు చేశారు. ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి, వైద్య సలహాలు అందజేశారు. మెరుగైన చికిత్స కోసం పలువురిని విజయవాడ వైవీ రావు ఉషా కార్డియాక్ హాస్పటల్‌కు తరలించారు.

చిరంజీవికి పద్మవిభూషణ్ ఇవ్వడంపై హర్షం

కొవ్వూరు: మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు ఇవ్వడంపై ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం హైదరాబాద్ వెళ్లి ఆయన నివాసంలో చిరంజీవిని కలిసి అభినందలు తెలిపారు. పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ఘంటా చిరంజీవి, అభిమాన సంఘం నాయకులు ఆవుల వాసు, కళ్లేపల్లి ప్రభాత్, కళ్లేపల్లి శ్రీనివాస్, జనపరెడ్డి వీరబాబు తదితరులు చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నిడదవోలు రూరల్: కోరుమామిడి శివారులో పేకాటస్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్ ఆదివారం తెలిపారు. నిందితుల వద్ద రూ.1,800 నగదును స్వాధీనపర్చుకున్నామని ఎస్సై పేర్కొన్నారు.

కొవ్వూరు: పట్టణంలోని టిడ్కో కాలనీ సమీపంలో పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టణ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వీరి నుంచి రూ.2,430 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై కె.జగన్‌మోహన్‌రావు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్టు తెలిపారు.

పట్టణంలో బీజేపీ పల్లెకు పోదాం కార్యక్రమం

నిడదవోలు: పట్టణంలో పలు వార్డుల్లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పల్లెకు పోదాం కార్యక్రమం చేపట్టారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు బండి సత్యనారాయణ, నీలం రామారావు, కుట్టంగ అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్ల పంపిణీ

నిడదవోలు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బాలింతలు, రోగులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, కాళ్ళ రాంబాబు, పోలదాసు శ్రీనివాసరావు, గొపిరెడ్డి శ్రీనివాస్, గుంటిపల్లి శివ కుమార్, గొన్నాబత్తుల రామారావు, పొన్నా సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



కొవ్వూరు చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వెంకట్రావు



మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- పట్టణంలోని చర్చిల సందర్శనం
- మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు

కొవ్వూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కొవ్వూరు ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు కోరారు. ఆదివారం కొవ్వూరు పురపాలక సంఘం పరిధిలో 11 చర్చిల్లోని సంఘస్తులను పరిచయం చేసుకున్నారు. స్థానిక పాస్టర్ల ద్వారా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ వర్గాలకు సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి రావడం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. అన్నీ రంగాల్లోను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అత్యంత ప్రాముఖ్యత నిస్తున్న జగన్‌కి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, కౌన్సిలర్లు బత్తి నాగరాజు, కంఠమణి రమేష్, రుత్తల భాస్కరరావు, చీరా అరుణ, నాయకులు వేము వెంకట రత్నం, మాసా ఆనంద్, చీర వెంకటరమణ, గంగాధర నాగేశ్వరరావు, చొప్పా అప్పల నాయుడు, సూర్ల నగేష్, చీలి ప్రసాద్, కవల నాగేశ్వర రావు, పతివాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల వేటకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

కొవ్వూరు: పోలవరం ప్రాజెక్టు వద్ద మత్స్యకారుల ఉపాధికి ఏవిధమైన ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు ప్రకటించారు. ఆదివారం పట్టణంలో ఒకటో వార్డు పరిధిలో రాజీవ్ కాలనీలో మత్స్యకారులతో ఆయన మాట్లాడారు. స్థానికంగా కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో చేపల వేటకు అటవీశాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంపై ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించానన్నారు. అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వార్డులో స్థానికుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. తాను నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటానని, రానున్న ఎన్నికల్లో తనను ఆదరించాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, నాయకులు పిక్కి శ్రీనివాస్, కౌన్సిలర్ కంఠమణి రమేష్, రుత్తల భాస్కరరావు, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, చోప్పా అప్పలనాయుడు, చీలి ప్రసాద్, గుర్రే రత్, సూర్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంట సంక్షేమ ఫలాలు



డి.ముప్పవరంలో గ్రామ సచివాలయ భవనం శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు



పెరవలిలో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- డి.ముప్పవరంలో గ్రామ సచివాలయ, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం

నిడదవోలు రూరల్: పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. డి.ముప్పవరం గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.23.60 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో, డి.ముప్పవరంలో రూ.21.48 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.11.18 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. సీఎం జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారుని ఇంటికే వచ్చి చేరుతున్నాయని చెప్పారు. నవరత్నాల పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి నాగదేవి, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగిరెడ్డి సత్తిపండు, ఎంపీటీసీ సభ్యుడు సంగినీడి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు ద్రోణంరాజు రాంబాబు, యాళ్ల రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాల ప్రభు, ముప్పిడి విజయ్, పసుపులేటి చిట్టియ్య, బట్టు భీమారావు, ఈఓపీఆర్డీ రత్నమాలిక, సచివాలయ సిబ్బంది, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధిని మరో గెలిపించాలి

పెరవలి: పేదల పెన్నిధి, సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలుపించుకుందామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు పిలుపునిచ్చారు. పెరవలిలో నూతన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 124 సార్లు బటన్ నొక్కారని, ఆయన కోసం ఓటర్లు రెండు సార్లు బటన్ నొక్కి రెండోసారి గెలుపించాలన్నారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, మండల వైఎస్సార్ సిపి అధ్యక్షులు వీరమళ్ళ సత్యనారాయణ, గృహసారదుల అధ్యక్షులు సూరిబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- గోపవరంలో మూడో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం



గోపవరంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, పార్టీశ్రేణులు

నిడదవోలు రూరల్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలుచేయడంతో పాటు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. గోపవరం గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు కర్రి సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేపల్లి చంటి, తోలేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మూడోరోజు ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ వల్లే అన్ని వర్గాలకు రాజ్యాధికారం దక్కిందన్నారు. రాష్ట్రంలో పెత్తందారులు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధంలో పుదల పక్షాన నిలిచిన సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, రాష్ట్ర నాయకులు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, ఎమ్మెల్యే తనయుడు వరుణ్‌సాయి, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు వడ్డి రాజు, దొడ్ల మురళీకృష్ణ, తాతపూడి నాగేశ్వరరావు, శివ, తోలేటి కృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తా

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి



మండపంలో శ్రీరామమూర్తిని సత్కరిస్తున్న మండల ఆర్యవైశ్య సంఘం పెద్దలు

గోపాలపురం: ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని రాష్ట్ర స్థాయిలో ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు తీసుకువస్తానని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి అన్నారు. గోపాలపురం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్యులు శ్రీరామమూర్తిని ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు మద్దు నారాయణరావు, సుతాపల్లి రామకృష్ణ, ఒబిలిశెట్టి కృష్ణ, గుబ్బా లక్ష్మణరావు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హోం మంత్రి వనితను కలిసిన 'గూడూరి' దంపతులు



మంత్రి వనితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్, రాధిక దంపతులు

దేవరపల్లి: రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితను తాడేపల్లిగూడెంలోని ఆమె స్వగృహంలో ఆదివారం రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాధిక దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఆమెను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి తానేటి వనిత డాక్టర్ శ్రీనివాస్, రాధిక దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు మంత్రి వనితను కలిసి అభినందించారు.

వేదోద్ధరణకు అధిక ప్రాధాన్యం



శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

నల్లజర్ల: భగవాన్ సత్యసాయి అవతార లక్ష్యంతో వేదోద్ధరణకు అధిక ప్రాధాన్యమిచ్చారని, వేద పఠనంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సత్యసాయి సేవా సంస్థల ఆంధ్రప్రదేశ్ వేదాధ్యయన విభాగం సమన్వయ కర్త కొఠారు సాయిహరి ప్రసాద్ శర్మ పిలుపునిచ్చారు. ఆదివారం నల్లజర్లలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టరు నల్లూరి వెంకటపతి గృహం వద్ద జరిగిన 70వ నమామి సాయిశత రుద్రీయం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. వేదాలలోను, పూజా విధానంలోను ఉన్న అర్థాలను, అంతరార్థాలను తెలుసుకొని భవితరాలకు తెలియజేయాలన్నారు. వేద పారాయణ వల్ల శారీరక, మానసిక రుగ్మతలను తొలగించుకొని ఆధ్యాత్మిక జీవితాన్ని నందమయంగా గడపడానికి దోహదపడుతుందన్నారు. లోక కల్యాణార్థం ప్రపంచ శాంతికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు బులుసువెంకటేశ్వర్లు, యార్లగడ్డ గోవిందరాజులు, శశి శేకరరావు, అయోధ్య శ్యాంసుందర్, ఇంద్రేశ్వరావు, ఎస్.వి.సాయిరాం, రోహిణి కుమార్, బి.రామలక్ష్మి, సబ్‌జోన్ కన్వీనర్ ఘంటా శివరామారావు, డాక్టరు నల్లూరి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.